

**2036 నాటికి 152 కోట్లు** > 7

దేశ జనాభాపై అంచనా.. మెరుగవనున్న లింగ నిష్పత్తి

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 14.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 50 ‖ వెల (Price) రూ.6.50

నవమి

సూర్యోదయం: 5-59, సూర్యాస్తమయం: 6-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: నవమి ఉదయం 10-24 వరకు, తదుపరి దశమి. నక్షత్రం: అనురాధ పగలు 12-12 వరకు, తదుపరి జ్యేష్ఠ. వర్జ్యం: సాయంత్రం 5-58 నుంచి రాత్రి 7-37 వరకు. రాహుకాలం: పగలు 12-20 నుంచి పగలు 1-55 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-55 నుంచి పగలు 12-45 వరకు. అమృతకాలం: రాత్రి 3-50 నుంచి తెల్లవారుజామున 5-28 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# అసిస్టెంట్‌కు ఎర.. చిక్కిన సార

## ఏసీబీ వలలో రంగారెడ్డి అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి

**నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించేందుకు రూ.8 లక్షలు**

**లంచానికి ఓకే చెప్పి.. ఏసీబీకి ఫిర్యాదు చేసిన బాధితుడు**

**కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్‌కు గాలం.. చిక్కిన అదనపు కలెక్టర్**

**డబ్బులు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ**

**సినిమాను తలపించిన అరెస్టు.. రాత్రంతా కలెక్టరేట్‌లో విచారణ**

**16 లక్షల నగదు, కీలకపత్రాలు స్వాధీనం.. 14 రోజుల రిమాండ్**

రంగారెడ్డి, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): అది సోమవారం రాత్రి 8:30 గంటలు. కొంగరకలాన్.. చుట్టూ సంజీవని వనం. సమీపంలో గుర్రంగూడ ఎక్స్ రోడ్డు. వాహనాలన్నీ పరుగులు తీస్తున్నాయి. పెద్ద సారు అప్పజెప్పిన పనిని పూర్తి చేయడానికి రంగారెడ్డి కలెక్టరేట్‌కు చెందిన సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్‌రెడ్డి అక్కడికి చేరుకున్నాడు. ఈలోపు ఓ బాధితుడు తన పని కోసం రూ.8 లక్షల లంచం ఇచ్చేందుకు అక్కడ వేచి ఉన్నాడు. ఆ డబ్బును బాధితుడి నుంచి మదన్‌మోహన్‌రెడ్డి తీసుకుని లెక్కించటం మొదలెట్టాడు. ఈలోపు అక్కడ మాటువేసిన ఏసీబీ అధికారులు రెప్పపాటులో మదన్ మోహన్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. సీన్ కట్ చేస్తే తూచ్.. 'ఇది నేను కాదు.. మా పెద్ద సారు చెప్పాడు. నన్ను వదిలేయండి' అని మొరపెట్టుకున్నాడు. కావాలంటే నిరూపిస్తానన్నాడు. ఎవరా పెద్ద సారు? అని అడిగితే.. అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి అని చెప్పాడు. సీన్ కట్ చేస్తే.... ఇదే లొకేషన్ > 11వ పేజీలో



లంచం సొమ్ముతో పట్టుబడిన రంగారెడ్డి అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్‌రెడ్డి

# నో చాన్స్..!

**ఎన్ని ఎత్తులు వేసినా మా నుంచి తప్పించుకోలేరు**

**అవినీతిపరులకు ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ హెచ్చరిక**



హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): లంచం తీసుకునేవారు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అవినీతి నిరోధకశాఖ నుంచి తప్పించుకోలేరని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. అందుకు అడిషనల్ కలెక్టర్, భూపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్‌రెడ్డి నిదర్శనమని తెలిపారు. ఏసీబీ బృందం చాకచక్యంగా వ్యవహరించి, అప్పటికప్పుడు ప్రణాళికలు మార్పు చేసుకుంటూ ఇద్దరినీ ట్రాప్ చేసిందని పేర్కొన్నారు.

గురుకులాల్లో మృత్యుఘోషపై బీఆర్‌ఎస్ పోరాటం ప్రారంభించగానే ప్రభుత్వంలో కదలిక మొదలైంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా నేతలు ప్రభుత్వ లోపాలను ఎక్కడికక్కడ ఎత్తిచూపారు. సోమవారం పెద్దాపూర్‌లో మృతిచెందిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్.. సర్కారు స్పందనరాహిత్యంపై చురకలు అంటించారు. 'పసిమొగ్గలు రాలుతున్నా స్పందించరా' అని ప్రశ్నించారు. చివరికి సర్కార్ స్పందించక తప్పలేదు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో ప్రభుత్వం తనిఖీలు చేపట్టింది. డిప్యూటీ సీఎం భట్టి పెద్దాపూర్ గురుకులాన్ని పరిశీలించారు.



పెద్దాపూర్ గురుకులంలో మృతిచెందిన విద్యార్థి అనిరుధ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

## కేటీఆర్ చురక

# సర్కార్‌లో కదలిక

దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. గురుకులాల్లో తనిఖీలు

ఏసీబీ, ఫుడ్‌సేఫ్టీ, తూనికలశాఖ సిబ్బందితో బృందాలు

పెద్దాపూర్ గురుకులాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం

మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగమిస్తాం: భట్టి

సర్కారు మొద్దునిద్ర వీడినందుకు సంతోషం: కేటీఆర్

కాంగ్రెస్ పాలనలో దిగజారుతున్న గురుకులాలు: హరీశ్

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న గురుకులాలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీయడంతో రేవంత్ సర్కారులో కదలిక వచ్చింది. ఓవైపు బీఆర్‌ఎస్ ఒత్తిడి, మరోవైపు ప్రజల్లో వెల్లువెత్తుతున్న ఆందోళనలతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకులంలో మృతిచెందిన ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌కు చెందిన అనిరుధ్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించిన కేటీఆర్, ఏ తల్లీ గర్భశోకంతో బాధపడకూడదంటూ గురుకులాల పనితీరు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. పిల్లల సంరక్షణ బాధ్యత ప్రభుత్వమే చూసుకోవాలని చెప్పడంతో 24 గంటల్లోనే సర్కారు స్పందించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమశాఖ మంత్రి > 12వ పేజీలో

# పెట్టుబడి.. కట్టుకథ

## ఊరూపేరూ లేని కంపెనీలతో రేవంత్ టీమ్ ఒప్పందాలు..!

- స్వచ్ఛ్ బయో, వాల్ష్ కార్రా ప్రకటనలతో దుమారం
- ఇదివరకే వచ్చిన సంస్థలతో విస్తరణ పేరిట మళ్లీ డీల్స్
- సీఎం పది రోజుల అమెరికా పర్యటనలో జరిగిందిదే!
- రూ.31,500 కోట్ల పెట్టుబడులంటూ సర్కార్ ప్రచారం
- వాస్తవాలను దాచి ప్రచారం చేసుకోవడంపై విమర్శలు
- బీఆర్‌ఎస్ సర్కార్ గత ఒప్పందాలతో నెటిజన్ల కౌంటర్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): పెట్టుబడులే లక్ష్యంగా సీఎం హోదాలో తొలిసారిగా రేవంత్‌రెడ్డి పది రోజులపాటు అమెరికా పర్యటనకు వెళ్లారు. ఈ నెల 3న ప్రారంభమైన ఈ పర్యటనలో రూ.31,500 కోట్ల పెట్టుబడులను సాధించినట్టు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) చేసుకున్నట్టు వివరించింది. దీంతో రాష్ట్రంలో కొత్తగా 30,750 ఉద్యోగాలు లభించనున్నట్టు తెలిపింది. అయి తే, రేవంత్ అమెరికా పర్యటనలో భాగంగా ఎంవోయూ చేసుకొన్న కంపెనీల్లో కొన్ని బోగస్ కంపెనీలు ఉన్నట్టు తెలుస్తున్నది. అంతేకాదు.. రేవంత్ బృందం ఒప్పందం చేసుకొన్న మరికొన్ని దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో సేవ లు ప్రారంభించాయని, బీఆర్‌ఎస్ హయాంలోనే ఆయా కంపెనీలతో ఒప్పందాలు జరిగాయని, ఇప్పుడు అవే కంపెనీలతో సేవల > 12వ పేజీలో



వెయ్యి కోట్ల పెట్టుబడి.. ఆఫీసు ఇది!

తెలంగాణలో రూ. వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్న 'స్వచ్ఛ్‌బయోగ్రీన్' హైదరాబాద్‌లోని కార్యాలయం ఇదే.






**ఉప్పు, చక్కెరలోనూ**

## మైక్రోప్లాస్టిక్స్

అన్ని భారత బ్రాండ్లలో గుర్తింపు > 7



**బీటెక్ మేనేజ్‌మెంట్**

## సీట్లకు రెక్కలు


సీట్ల కన్వర్షన్‌కు సర్కారు నో

మేనేజ్‌మెంట్ సీట్ల కోసం విద్యార్థుల వెతుకులాట > 10

15 లక్షల వరకు డిమాండ్

## నేడు వైద్యసేవల బహిష్కరణ

**కోల్‌కతా ఘటనను నిరసిస్తూ జూనియర్ డాక్టర్లు, సీనియర్, సూపర్ స్పెషాలిటీ రెసిడెంట్ల నిర్ణయం** > 8




# ఉద్యోగ జేఏసీ ఝలక్!



**ఉద్యోగుల అల్టిమేటంతో ప్రభుత్వంలో వణుకు**

**భవిష్యత్తు కార్యాచరణపై అధికారవర్గాల ఆరా**

**సంఘాల నేతలపై ఇంటెలిజెన్స్ వర్గాల నిఘా?**

**సర్కారు తీరుపై రగులుతున్న ఎంప్లాయీస్**

**మరో పోరాటానికి సిద్ధమంటున్న సంఘాలు**

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ) : 'కొత్త ప్రభుత్వమని ఇన్నాళ్లు ఓపిక పట్టినం. సర్కారుకు కాస్త వెసులుబాటు ఇవ్వాలని ఆగినం. సమస్యలు పరిష్కరించాలని విజ్ఞాపనలు, వినతిపత్రాలిచ్చి వేడుకున్నం. 8 నెలలైనా ఒక్కటి కూడా పరిష్కారం కాక మాపై కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఒత్తిడి పెరిగింది. రాష్ట్రస్థాయి క్యాడర్‌కు మేం సమాధానం చెప్పుకోగలుగుతున్నాం కానీ కింది స్థాయి క్యాడర్‌కు చెప్పుకోలేకపోతున్నం. వాళ్లు వినేలా లేరు. ఇది ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. గతంలో తెలంగాణ సాధన కోసం ఉద్యోగులమంతా జేఏసీగా ఏర్పడ్డం.. కొట్లాడినం. మళ్లీ ఇప్పుడు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సంఘాలన్నీ కలిసి జేఏసీగా ఏర్పడాల్సి వచ్చింది.' 'మేమేం గొంతెమ్మ కోరికలు కోరడంలేదు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టినవే అడుగుతున్నం. తక్షణమే > 5వ పేజీలో



## రుణమాఫీలో రైతుకు ద్రోహం జరిగింది

2 లక్షల వరకు మాఫీ చేస్తానన్న సీఎం రేవంత్ ఇంతవరకూ పూర్తి చేయలేదు

ఎంపీ బలరాంనాయక్ వ్యాఖ్యలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 13 : రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని ఎన్నోసార్లు చెప్పారని కానీ ఇప్పటి వరకు చేయలేదని మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ పోరిక బలరాంనాయక్ అన్నారు. రుణమాఫీలో రైతుకు ద్రోహం జరిగిందని ఆయన అంగీకరించారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి > 2వ పేజీలో

## ఉచితాలకు పైసలుంటయ్.. పరిహారానికి లేవా?

**ఇలాగే ఉంటే, ఉచిత పథకాలు రద్దు చేస్తాం**

**భూ పరిహారానికి సంబంధించిన కేసులో మహారాష్ట్ర సర్కారుపై సుప్రీంకోర్టు సీరియస్**



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): అటవీ భూమిలో నిర్మాణాలు, బాధిత వ్యక్తికి పరిహారం చెల్లింపులో అలసత్వం వహించడంపై మహారాష్ట్రలోని షిండే సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. 'లాడ్లీ బెహనా', 'లడ్కా భౌ' వంటి ఉచిత పథకాల కోసం ప్రభుత్వం దగ్గర నిధులు ఉంటాయిగానీ, బాధితులకు పరిహారం చెల్లించడానికి మాత్రం పైసలు ఉండవా? అంటూ > 7వ పేజీలో



## హైదరాబాద్‌ను రంగనాథ్‌కు రాసిచ్చారా?

హైడ్రా కమిషనర్ తీరుపై సీఎంకు ఫిర్యాదు చేస్తా.. అధికారులపై ఎమ్మెల్యే దానం ఆగ్రహం > 12

శాసనసభాహక్కుల ఉల్లంఘన నోటీస్ ఇస్తానని వార్నింగ్

## కొత్త పంచాయతీలు 223

> 11

**రాష్ట్రంలో 12,991కి చేరిన జీపీల సంఖ్య**



## ఏపీ నెత్తిన సర్కారు పాలు!

### తెలంగాణ డెయిరీని మూసేసే కుట్ర?

- ఆంధ్ర డెయిరీలను పెంచి పోషిస్తున్నారా?
- విజయ పాడిరైతులకు రూ. కోట్ల బకాయిలు
- నాలుగు నెలలుగా డబ్బులు చెల్లించని సంస్థ
- 15 రోజుల్లో చెల్లించకుంటే ఆందోళన చేస్తాం
- మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరిక

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో విజయ డెయిరీకి పాలు పోస్తున్న రైతులకు నాలుగు నెలలుగా కోట్లాది రూపాయల బకాయిలను చెల్లించడంలేదని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. విజయ డెయిరీని బొందపెట్టి ఆంధ్రా డెయిరీలను పెంచి పోషించే కుట్ర జరుగుతున్నదా? అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. గతంలో ప్రతి 15 రోజులకు ఒకసారి చెల్లింపులు చేసేవారమని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నాలుగు నెలలుగా చెల్లింపులు చేయడంలేదని మండిపడ్డారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియా > 2వ పేజీలో



> 2

## రేపటిలోగా మాఫీ చేయాలి

ఆగస్టు 15 లోగా పూర్తిచేస్తానన్న ముఖ్యమంత్రి ఎక్కడ?

31 వేల కోట్లకు మీరు మాఫీ చేసింది 18 వేల కోట్లా ?

రుణమాఫీ చేయకుంటే కాంగ్రెసోళ్లు పల్లెల్లో తిరగలేరు

రవాణా శాఖ అవినీతిపై పొన్నం శ్వేతపత్రం ఇస్తారా?

బీఆర్‌ఎస్ నేతలు పెద్ది సుదర్శన్, ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజం

# ఇందిరాసాగర్ చెరువుకు ఉరి!

**'అసైన్డ్ భూముల్లో వెంచర్' వ్యవహారంలో కొత్త కోణం**

**512 ఎకరాల ఆయకట్టు ఉన్న ఇందిరాసాగర్‌కు ముప్పు**



గుట్టలను తొలిచి రాళ్లు, మట్టి బఫర్ జోన్‌లో పారబోత

కుంచించుకుపోతున్న 18 ఎకరాలకుపైగా విస్తీర్ణమున్న కాల్వ

భవిష్యత్తులో దిగువన ఉన్న అనాజ్‌పూర్ చెరువుకూ తీవ్ర నష్టం

హైడ్రా పరిధిలోని ఓ నీటి వనరుకు ప్రమాద ఘంటికలు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా ఏర్పడక ముందు నిర్మించిన ఇందిరాసాగర్.. అంటే 1980లోనే అందుబాటులోకి వచ్చిన నీటి వనరుకు ఇప్పుడు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఎగువన రావిర్యాల నుంచి వరద నీరు వచ్చి చేరడంతో వందల ఎకరాల ఆయకట్టుకు జీవం పోసే చెరువుకు అకస్మాత్తుగా 'రియల్' ముప్పు వచ్చి పడింది. ఇందిరాసాగర్‌కు వరద నీటిని మోసుకొచ్చే దాదాపు వంద ఫీట్ల వెడల్పుతో ఉండే ఫీడర్ చానెల్‌తోపాటు బఫర్‌జోన్ పెద్ద పెద్ద బండరాళ్లు, మట్టితో కుంచించుకుపోతున్నది. ఎత్తయిన గుట్టలతో పర్యాటక ప్రాంతంగా విరాజిల్లిన ఇందిరాసాగర్‌కు ఇప్పుడు ఆ గుట్టలే > 11వ పేజీలో

## వంద ఫీట్ల రహదారులపై హైడ్రామా

పొలాలకు వెళ్లేందుకే రహదారుల నిర్మాణమట

రైతులు కోరితేనే నిర్మాణ సంస్థ పనులు చేపట్టిందట

రైతుల కోసమే అయితే వంద ఫీట్ల రోడ్డెందుకు?

ప్రశ్నించిన ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునీత

రెండు రోజుల్లో పీవోటీ కింద స్వాధీనం > 11